ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 10 సంచిక 118

విజయవాడ, అక్టోబరు 30, 1975 గురువారం

6 పేజీలు 25 పైసలు

మీకో అమూల్యకానుక

అనేక మహాత్మ్యాలు చేసి, అద్భుతాలు చూపించి, మానవాళికి నిరంతర జ్యోతి అయిన ఒక మహనీయుని కమనీయగాథ. అయన మహోత్కృష్ట ప్రవచనాలు కలిగి, అందమైన, ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖచిత్రంతో ముచ్చటగా ముద్రింపబడిన ఒక అమూల్యమైన పుస్తకం మీద పూర్తిగా ఉచితంగా, సాంతంగా కావాలనుకుంటే మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చు లేకుండ, ఆ చక్కని కానుకను పొందండి.

ఫార్ కార్నర్స్, పోస్టు బాక్సు 315, విజయవాడ-2.
FAR CORNERS.

ఆల్పిన్ రిఫ్రిజిరేటర్స్

నేడే కొని మీ ఇంటిని ఆనందమయంచేసుకోండి

మన్నిక ఎక్కువ — ఖర్చు తక్కువ
వివిధ కెపాసిటీలలో లభించును.

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H.O.) లబ్బీపేట, విజయవాడ-10.
బ్రాంచీలు : వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు

గుప్తధనం పట్టివేతకు దేశంలో పెద్ద ఎత్తున అధికార్ల దాడులు

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, హైదరాబాద్, జైపూరు, ఆగ్రాలలో నగల దుకాణాలు సోదా

"స్కూళ్ళలో విద్యార్థుల కపీసపు హాజరు పరిమితి తగ్గించారట!".

"అది చాలదు. హాజరుసు బట్టి ప్యాస్ మార్కులు కూడా నిర్ణయించాలి. 15% రోజులు హాజరైతే, 15% మార్కులు చాలు అని....!"

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— గుప్త ధనాన్ని వెలికితీసే లక్ష్యంతో ఆదాయం పన్ను అధికారులు నిన్న దేశమంతటా పేరుమోసిన నగల దుకాణాలపై పెద్ద ఎత్తున దాడులు జరిపారు. ఒక కోటీశ్వరుడు పైగా విలువగల చెక్కుల లోకిరాని బంగారు నగలను, వజ్రాలను వారు స్వాధీనంచేసికొన్నారు.

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, హైదరాబాద్, జైపూర్, ఆగ్రాలలోని 75 వర్తక, నివాస భవనాలపై అధికారులు దాడులు జరిపారని, అవి పేరుమోసిన ఎన్నెందు మంది నగల వర్తకులకు, ముగ్గురు ఇతర వ్యాపారులకు చెందినవని. హరి వర్ధ విశేషమైన మెట్రాలలో బొంగారం నిల్వలు దొరికాయని అధికార వర్గాలు తెలియజేశాయి.

ఢిల్లీలో డజను సంస్థలపై దాడులు

ఆదాయంపన్నుశాఖ అధికారులు రాజధానిలో నగలు, వజ్రాల వర్తకులకు చెందిన డజనుపైగా సంస్థలపై దాడులుచేశారు. దర్యాప్తుల విభాగం డైరెక్టరు శ్రీ హరి హరిలాల్ నాయకత్వాన మంగళవారం తెల్లవారుజామున ఈ దాడులు ప్రారంభమైనాయి. అవి నిన్న రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగాయి. కొన్ని గంటల పాటువిరామం తర్వాత ఈ సోదాలు నేటి ఉదయం మరల మొదలయ్యాయి.

కానాట్‌సర్కస్, కరోల్‌బాగ్, జన పథ్, దాందిని చౌక్, దరిబాకలాన్, పంజాబీబాగ్‌లలో వున్న నగలు, వజ్రాల వర్తకుల దుకాణాలలో సోదాలుజరిగాయి.

ఈ వర్తక సంస్థలపై దాడులు జరిపే ముందు ఆదాయం పన్ను అధికారులు బంగారపు వరకుల ఇళ్ళను కూడా సోదా చేశారు. తామింకా దర్యాప్తులను పూర్తి చేయనందున వాటి గురించి ఏదైనా చెప్పడం తొందరపాటు కాగలదని ఆదాయం పన్ను శాఖ అధికారి ఒకరు అన్నారు.

బొంబాయిలో

బొంబాయి, అక్టోబరు 29— నగరంలోని ఆదాయం పన్ను అధికారులు స్వర్ణ నియంత్రణ విభాగంలో కలిసి పెద్దఎత్తున దాడులు ప్రారంభించారు. వజ్రాలవ్యాపారంలో, నగల వర్తకంలో పేరుమోసిన వారి దుకాణాలపైన, ఇళ్ళపైన ఒకేసారి దాడులు జరిగాయి. గుప్తధనాన్ని, బంగారాన్ని పట్టుకోవడం ఈ సోదాల లక్ష్యంగా వున్నట్టు భావిస్తున్నారు.

ఈ దాడులు ఒకటి, రెండు రోజుల క్రితమే ప్రారంభమయ్యాయి. ఈ వర్తకుల దుకాణాలలో కొన్నింటికి అధికారులు సీలు వేశారు. అకౌంటు పుస్తకాలు తనిఖీ చేస్తున్నారు.

కలకత్తాలో

కలకత్తా, అక్టోబరు 29— ఆదాయం పన్ను అధికారులు నిన్న ఒక పెద్ద వర్తకునితో సహా కొందరు వ్యాపారుల దుకాణాలపైన, ఇళ్ళపైన దాడులు చేశారు. కొన్ని బ్యాంకిలాకర్లను కూడా సీళ్ళువేసినట్లు ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ శ్రీ కె. శ్రీనివాసన్ నేడు చెప్పారు.

తిరుచిలో

తిరుచి, అక్టోబర్ 29 — కస్టమ్స్, సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు నిన్న ఇక్కడ పెద్ద ఎత్తున తీవ్రతలో వున్న వదిహేను నగల దుకాణాలపైన దాడులు చేశారు. వారి ఇళ్ళను కూడా సోదా చేశారు.

దాదాపు 20 వేల రూపాయల విలువగల బొంగారాన్ని, ఏడువేల విలువైన బొంగారు వస్తువులను, యాభైవేల పౌండ్ల హుండీ వ్యాపారానికి సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులుస్వాధీనం చేసుకున్నారు.

కామన్వెల్త్ సభలో ఉచితంగా కాఫీ, టీ

న్యూఢిల్లీ, అక్టోబరు 29— 21వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభలకు హాజరౌతున్న వివిధ దేశాల ప్రతినిధులకు భారతదేశపు కాఫీ, టీ అత్యంత ప్రీతి పాత్రమైనవి.

ప్రతినిధులకు వేడి వేడి కాఫీ, టీ ఉచితంగా అందించడానికి కాఫీ, టీబోర్డు వారు ప్రత్యేకంగా ఏర్పాట్లుచేశారు.

మహాసభకు ప్రతినిధులకు బహూకరించేందుకై ఇన్‌సెంట్ కాఫీ అందమైన భరిణెలను బెంగుళూరునుండి విమానంలో తెప్పించినట్లు కాఫీబోర్డు స్పెషల్ ఆఫీసరు తెలిపారు.

కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. రామ్‌ఫాల్ న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరాగాంధీతో సంప్రతింపులు జరిపినప్పటి ఫొటో

కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. రామ్‌ఫాల్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్ అలీ అహమ్మద్‌ను కలుసుకున్నప్పటి ఫొటో

తక్కువమంది సభ్యులుంగల ట్రేడ్‌యూనియన్ల గుర్తింపు రద్దు

చట్టం సవరణకు రాష్ట్ర ప్రభుత్వం యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29— ఒక పరిశ్రమలో లేదా ఒక వృత్తిలో పనిచేసే మొత్తం కార్మికులలో 25 శాతంకంటే తక్కువమంది సభ్యులున్న ట్రేడ్ యూనియన్లకు సదుపాయం (గుర్తింపు) రద్దు చేయడానికి వీలుగా ట్రేడ్ యూనియన్ చట్టం నిబంధనలను సవరించే ఒక ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

కార్మికశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు ఇక్కడ ఈ సంగతిని విలేకరులతో ఇలా చట్టాన్ని సవరించడానికి. దీనితో పాటు అందుకు సంబంధించిన కార్మిక శాఖ అధికారులు నిర్వహించే రాజీపంచాయితీలు వంటి వాటికి సంస్థల యజమానులు, కార్మికులు విధిగాహాజరుకావాలని నిర్ధయించడానికి వీలుగా వారిశ్రామిక వివాదాల చట్టాన్నిసవరించడానికి, కేంద్ర ప్రభుత్వం ఆమోదమతిని అభ్యర్థిస్తున్నామని పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్న మరొక ప్రతిపాదన—పారిశ్రామిక వివాదాల చట్టానికి సవరణ. కార్మిక వ్యవహారాలలో అక్రమ పద్ధతులను సంబంధించిన ఈ సవరణ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ పరిశీలనలో వుంది.

అంతకు ముందు సచివాలయంలోని కమిటీ హాలులో కార్మిక శాఖ అధికారుల సమావేశంలో కార్మిక శాఖ మంత్రిప్రసంగిస్తూ, పరిశ్రమలలోను, వృత్తులలోను కార్మిక సంఘాలను గుర్తించడానికి, వాటికి ఎన్నికలు రహస్య బ్యాలట్ పద్ధతిలో జరగాలనే నిబంధనాన్ని రాష్ట్రప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు.

ఇందుకు అవసరమయిన ఏర్పాట్లు త్వరలో పూర్తి అవుతాయని ఆయన అన్నారు. ఒక కార్మిక సంఘానికి మరొక కార్మిక సంఘానికి వచ్చే పోటీలను, ఒకే కార్మిక సంఘంలో పోటీలను నివారించి, పరిశ్రమలో కొంతకాలం నిలిచే శాంతిని నెలకొల్పడానికి ఈ పద్ధతి దోహదపడుతుందని మంత్రి చెప్పారు.

కార్మిక శాఖ ఇచ్చే ఆదేశాన్ని యాజమాన్యం లేదా కార్మికులు నిర్లక్ష్యం చేసినా, అతిక్రమించినా తీవ్ర పరిణామాలను వారు ఎదుర్కొనవలసివుంటుందని. అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి శ్రీ అంజయ్య హెచ్చరించారు.

పరిశ్రమలలో ప్రశాంత పరిస్థితులను పరిరక్షించి, వి రాటంకంగా పనులలో ఉత్పత్తి కొనసాగేటట్టు చూడడానికి ఏర్పడిన జాతీయ సంస్థ పద్ధతులలో రాష్ట్ర సాయి త్రైపాక్షిక కేంద్ర సంఘం నిర్మాణం గురించి బహుశా మంత్రి చెప్పకపోయారు.

రాష్ట్రంలోని పరిశ్రమలలో ఇంతకు ముందు ఎన్నడూలేని ప్రశాంత పరిస్థితులు ఏర్పడ్డాయని మంత్రి అంటూ, కార్మికులలో అశాంతి ఎక్కడ ఏర్పడినా దానికి ప్రధాన కారణం తమ రాజకీయ ప్రయోజనాలకు, లేదా ఆర్థిక ప్రయోజనాలకు కార్మికులను స్వార్థపరులు అర్థికంగాను, రాజకీయంగాను దోచుకోవడమేనని పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులు పనిచేసే పరిస్థితులను మెరుగుపరిచడానికి, వ్యవసాయ కార్మికుల సంక్షేమనిధిని ఏర్పాటు చేయడానికి ఒక శాసనం తీసుకువచ్చేసంగతిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదిని మంత్రి వివరించారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు సక్రమంగా అమలు జరిగేటట్టు చూడడానికి సమితి స్థాయిలో సమాకమిటీని ఏర్పాటు చేస్తానని మంత్రి చెప్పారు.

స్వర్ణకారుల పునరావాస కమిటీ

రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29— స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం నలుగురు సభ్యులతో స్వర్ణకారుల పునరావాస కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో పరిశ్రమలు, వాణిజ్య, కార్మిక డిప్యూటీ కార్యదర్శి, పరిశ్రమల అదనపు డైరెక్టర్, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ కాపాని నారాయణ సభ్యులుగా వుంటారు.

అయిదు వేల కన్న తక్కువగా వార్షికాదాయం వున్న స్వర్ణకారుల కుటుంబాలలోని బాలబాలికలకు ఉచిత విద్యా సౌకర్యాలను, పునరావాస పథకాలు వంటి విషయమై గైకొనవలసిన జాగ్రత్తలను ఈ కమిటి పరిశీలిస్తుంది.

స్వయం ఉపాధిపథకం ప్రకారం పూజారులకు ఆరిక సహాయం

హైదరాబాద్, అక్టోబర్ 29— స్వయం ఉపాధి పథకం క్రింద పూజారులకు కూడా ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారు ప్రారంభించారు.

బ్యాంక్ ప్రతినిధి ఒకరు నిన్న 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ, గుల్బర్గా జిల్లాలోని గనుగపూర్ గ్రామంలోని దత్తాత్రేయ దేవాలయంలోని 15 మంది పూజారులకు తలా 1500 రూపాయల ఆర్థిక సహాయం చేసినట్టు తెలియజేశారు.

సంవత్సరానికి మూడు పాడ్లు జరిగే ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు భోజనవసతులు అక్కడ లేవని, అందువల్ల, వారికి భోజన వసతులు సమకూర్చడానికి పూజారులకి ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రోత్సహించడం జరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

భక్తులకు పెట్టే భోజనాలకు పూజారులు చార్జీ వసూలు చేయకుండా బ్యాంకు ఆ మొత్తాలు విడుపుంటుందని ఆయన తెలియజేశారు.

సబబైన ప్రాతిపదికపై ఆహారం, ఇంధనం వనరుల పంపిణీ

కామన్వెల్తు వార్లమెంటరీ మహాసభలో భారత ప్రతినిధి శ్రీ వి. బి. రాజు సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— పంచన్న దేశాలు ఇందనపు వనరులను విలాసావసరాలకు వృథాచేస్తున్నాయని. ప్రపంచంలోని ఇందనం, ఆహార విధులు సబబైన ప్రాతిపదికపై పంపిణీ కానంతవరకు ప్రపంచంలో శాంతి నెలకొనడం సాధ్యం కాదని భారతదేశం నేడు స్పష్టంచేసింది.

ఇక్కడ జరుగుతున్న కామన్వెల్తు పార్లమెంటరీ మహాసభలో భారత ప్రతినిధి శ్రీ వి. బి. రాజు ప్రసంగిస్తూ అమెరికాలో పెట్రోలియం వస్తువుల తలసరి వార్షికం 11241 కిలో గ్రాములు కాగా ఇండియాలో తలసరి వార్షికం అందులో పదహారోవ వంతు కూడా లేదని అన్నారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఇందన సంక్షోభం సందర్భంగా ఈ వనరుల వినియోగంలోని అసమానతలకు ఉద్రిక్తతలకు దారితీస్తున్నవని ఆయన అన్నారు.

ఇందనపు వనరులను విలాసావసరాలకు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం అంతర్జాతీయ కలిగిస్తున్నదని. అభివృద్ధిచెందుతున్న ప్రపంచానికి ఇందనాల కొరత అన్న సమస్య లేదని. చెల్లింపుల విషయం మాత్రమే సమస్యగా వున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఏర్పడిన ఇందనపు సంక్షోభాన్ని సంపన్న దేశాలు తట్టుకొనగలిగినా, రేపు హెచ్చింపు ధరాన్ని వర్తమాన దేశాలు, బడుగు దేశాలు తట్టుకొనడం కష్టం కాగలదని ఆయన అన్నారు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితి కూడా క్షీణించగానే ఉన్న అయిల్ రవ పెరుగుదలవల్ల చిక్కుపడుతున్న దేశాలకు తమ ప్రభుత్వం ఋణసహాయాన్నికొనసాగించగలదని బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు లార్డ్ షెపర్డ్ హామీ నివ్వడం.

పెట్రోలియం బదులుగా అణుశక్తిని వాడడానికి తేవడానికి అవకాశాలు పెరుగుగా కన్పిస్తున్నాయని. అయితేఅణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు విన్నవైన వాటికి వినియోగించడంకంటా జాగ్రత్తలు గైకొనాలని ఆయన అన్నారు.

వియత్నామ్ ఆర్థిక పునర్నిర్మాణానికి సోవియెట్ సహాయం

—బ్రెజ్నెవ్ వాగ్దానం

మాస్కో, అక్టోబరు 29— వియత్నామ్, లావోస్, కాంబోడియాలలో యుద్ధం పరిసమాప్తి అనియాలో రాజకీయ వాతావరణం మెరుగుదలకు, అభివృద్ధి అంతటా సుస్థిర శాంతి పునాదులు ఏర్పరచడానికి తోడ్పడగలదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ నిన్న ఆశాభావం ప్రకటించారు.

ఉత్తర వియత్నామ్ వర్కర్స్ పార్టీ (కమ్యూనిస్టు పార్టీ) ప్రధాన కార్యదర్శి లీడువాన్ నాయకత్వం [illegible] శాంతిసాధన అత్యంత ప్రధానమని రష్యా భావిస్తున్నదని అన్నారు.

వియత్నామ్ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి సోవియెట్ సహాయాన్ని అందిస్తానని వాగ్దానం చేశారు.

సోవియెట్ సహాయానికి ప్రత్యేకించి యుద్ధకాలంలో చేసిన సహాయానికి లీడువాన్ కృతజ్ఞత తెలిపారు.

కేరళలో చెరకు కొరత కారణంగా సందర్భార పరిశ్రమ రీత్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు కొట్టాయం వార్త.

దారిద్ర్య నిర్మూలనకు ఇతోధికంగా తోడ్పాటు

సంపన్నదేశాలకు కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి రామ్‌ఫాల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 29 —ప్రపంచంలో దాదాపుగా 100 కోట్ల మందిని పీడిస్తున్న దారిద్ర్యాన్ని నిర్మూలించే కృషిలో లక్ష్యశుద్ధితో పాల్గొనవలసిందిగా సంపన్నదేశాలకు కామన్వెల్తు సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రామ్‌ఫాల్ నేడు విజ్ఞప్తిచేశారు.

21 వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభ రెండవరోజు సమావేశంలో ప్రసంగిస్తూ, మానవ వికాసానికి ప్రపంచంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడం అవసరమనే విషయాన్ని, వర్ధమాన దేశాలలో న్యాయమైన, ప్రజాస్వామిక సమాజాలు నెలకొనాలని కాంక్షించే సంపన్న దేశాలలోని వారంతా గుర్తించి తీరాలని శ్రీ రామ్‌ఫాల్ అన్నారు.

వారికి ఆ ఆసక్తి నిజమైనదైతే, నేడు ప్రపంచ దేశాలను ఎంతగానో వేధిస్తున్న దుర్భరమైన అసమానతలను తగ్గించడానికి, దారిద్ర్యంనుంచి విముక్తి చేయడానికి రోదసిగల నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడం ద్వారా తమ లక్ష్యశుద్ధిని ప్రదర్శించాలని ఆయన అన్నారు.

పౌర, రాజకీయ హక్కులు, సాంఘిక దాయకమైన ప్రాథమిక హక్కులే వ్యాపకంగా కొందరు తరచుగా అభిప్రాయపడుతుంటారు. కాస్తవంగా వాటిని నిరాకరించడం ఆ లక్ష్య సాధనకు అనుగుణం కాదు అని ఆయన అన్నారు.

అయితే విజ్ఞానికి పౌర, రాజకీయ హక్కులు న్యాయవంతమైన సమాజ లక్షణాలలో ఒక భాగం మాత్రమే ప్రజలందరికీ వాస్తవమైన స్వాంతంత్ర్యం. ఆర్థిక హక్కులు కలిగి ఉండేలా చేయడమే అట్టి సమాజం ముఖ్య కర్తవ్యం అని ఆయన అన్నారు.

ఆర్థిక అసమానతలను తొలగించడానికి పరస్పర సహకారంతో కృషిచేయాలని కింగ్‌స్టన్‌లో జరిగిన కామన్వెల్త్ దేశాల ప్రభుత్వాధినేతల సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన విజ్ఞప్తిని ఉపహరిస్తూ ఈ విషయంలో పరిమితంగా కామన్వెల్తు కార్యాచరణకు ఉపక్రమించిందని ఆయన అన్నారు.

కామన్వెల్త్‌ను ఎదుర్కొంటున్న రాజకీయ సమస్యలను ప్రస్తావిస్తూ, దక్షిణాఫ్రికా, రొడీషియా, జాంబియాలను ఆయన ఉటంకించారు. కామన్వెల్తు కార్యాచరణలో అవి ప్రధానాంశాలుగా ఉండాలని ఆయన అన్నారు.

తీర్పు

'సమాజానికి ఉరిశిక్ష విధిస్తున్నాను-' అని న్యాయమూర్తి ఇచ్చిన తీర్పును అమలుపర్చే విధానంలో సమాజం నిర్వహించవలసిన పాత్ర ఏమిటి ?

తనలో కలిగే మార్పులతో ఆ మరణశిక్ష నుండి రక్షణ కోరుకొంటుందా ? లేక అమలు పర్చలేని ఆ 'తీర్పు'ను పరిహసిస్తూ మరింత విశృంఖలంగా ప్రవర్తిస్తుందా ?

దానికి సమాధానం కోరుతూ విశ్వేశ్వరరావు చేసిన ప్రయోగమే 'తీర్పు'

GOTETI

అధికార భాషపై జాతీయ సదస్సు

శ్రీ వావిలాల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29— వివిధ రాష్ట్రాలలో అధికార భాషగా ప్రాంతీయ భాషల అమలుకై జరుగుతున్న కృషిని సమన్వయం చేసి, అవగాహన చేసుకునే నిమిత్తం జాతీయ స్థాయిలో ఒక సదస్సును ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య నేడు కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

కేంద్ర న్యాయ, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీపతి సరోజినీ మహిషితో నేడు జరిపిన చర్చలలో శ్రీ గోపాలకృష్ణయ్య అమెకు ఈ సూచన చేశారు

భారత రాజ్యాంగం తెలుగు అనువాదాలను ముద్రించాలని శ్రీ వావిలాల అమెకు సూచించారు.

శ్రీ వావిలాల వెంట కమిషన్ కార్యదర్శి శ్రీ బి. రామకృష్ణారెడ్డి, సభ్యులు శ్రీ తులాబండల నాగేశ్వరరావు కూడా ఉన్నారు.

చింతలపాటి బాపిరాజు ధర్మ సంస్థకు స్పెషల్ ఆఫీసర్

హైదరాబాద్, అక్టోబరు 29— పశ్చిమ గోదావరి జిల్లా చినమండ్రికొలనులోని చింతలపాటి బాపిరాజు ధర్మవనస్థకు స్పెషల్ ఆఫీసరుగా స్కూలు ఎడ్యుకేషన్ డైరెక్టరు కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టరుగావున్న శ్రీ ఎమ్. వి. వెంకటరెడ్డి నియమితులయారు.

ఆసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లకు గజెటెడ్ హోదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29— పెద్దన్నరి అసిస్టెంట్ సర్వీస్ ఉద్యోగాలను ఏ యే వర్గములు, పద్ధతులలో గజెటెడ్ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందో అవే వర్గములు, పద్ధతులలో రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు ఉద్యోగాలను కూడా గజెటెడ్ ఉద్యోగులుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందుకుఅనుగుణంగా ఒక ఉత్తర్వును ప్రభుత్వం నిన్న జారీచేసింది.

అయితే, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు వారి కార్యాలయాలలో గాని, నివాసగృహాలలో గాని ఆఫీసర్లను నియమించే అవకాశంవుండదు. కాని, వారు గజెటెడ్ ఆఫీసర్లకు లభించే రాయితీలు, భత్యాలు ఇకముందు కూడా ఈ అధికారులకు లభిస్తాయి.

రాష్ట్రంలో అంతటా సుమారు 200 మంది అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు వున్నారు.

అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. అప్పారావు ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి వ్యవసాయశాఖ మంత్రికి ఈ అధికారులు ఎంత కాలంగానో అడుగుతున్న ఈ కోరికను గుర్తించినందుకు, కృతజ్ఞత తెలియజేశారు. ఇటీవల జరిగిన చేతనాల సవరణలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి పునః పరిశీలిస్తారని. ఇతర సాంకేతిక శాఖలలో ఇదే హోదాలో పనిచేస్తున్న అధికారులకు ఇచ్చే చేతనాలు తమకుకూడా లభించే ఏర్పాటుచేస్తారని ఆ ప్రకటనలో ఆశించారు.

ఉస్మానియా, బి.ఎ, బి.కామ్. పరీక్షలు

హైదరాబాద్, అక్టోబరు 29— నవంబరు, డిసెంబరు నెలలో జరగవలసి వున్న బి.ఏ బి కామ్. పార్ట్-i, పార్ట్ii ఎక్స్‌టర్నల్ పరీక్షలను హైదరాబాద్ పికిందరాబాద్ జంట నగరాలలోని వివిధ కేంద్రాలలో నిర్వహిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఎక్స్‌టర్నల్ అభ్యర్థులను జిల్లా కాలేజీలలో పరీక్ష కేంద్రాలు నిర్వహించబోవడం లేదు.

14 ఏండ్లు పరాధీనమైన పొలం కొలది గంటలలో హరిజనునికి దఖలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 29— ఒక హరిజన రైతు తన రెండెన్నర ఎకరాల పొలం కడచిన 14 సంవత్సరాలుగా ఒక దనిక భూస్వామి ఆక్రమణలో వున్నట్లు తెలిసిన 14 గంటలలోనే ఆ భూమి అతని స్వాధీనంఅయినట్టు రాష్ట్ర మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి చెప్పారు.

కడప జిల్లా రాయచోటి తాలూకా అబ్బవారుపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తుండగా ఒక హరిజనుడు హఠాత్తుగా లేచి నిలబడి ఒక భూస్వామి ఆక్రమ పాలీసంలో వున్న తన భూమిని తనకు తిరిగి ఇప్పించగలరా అని సవాలు చేసినట్టు మంత్రి శ్రీ మునుస్వామి చెప్పారు. ఆభూస్వామిని పిలిపించి,12 గంటల వ్యవధిలో భూమిని హరిజనునికి స్వాధీనం చేయాలని. లేకపోతే అత్యయిక పరిస్థితి నిబంధనకింద తీసుకొనే కఠిన చర్యలను ఎదుర్కొనవలసి వస్తుందని స్పష్టంగా చెప్పడం జరిగిందని మంత్రి తెలియజేశారు. 12 గంటల గడువులోపలనే ఆ భూస్వామి తన ఆక్రమణలో వున్న భూమిని తిరిగి ఇచ్చివేశాడని అయన అన్నారు.

మంత్రి శ్రీ మునుస్వామి ఈ సందర్భంలో మరొక సంఘటన గురించి ప్రస్తావించి, కృష్ణాజిల్లా తిరిగోవ్వుల గ్రామంలోని కొంతమంది హరిజనులకు గత 38 సంవత్సరాలుగా 4.00 ఎకరాల చెరువుకట్ట పొలాన్ని సాగు చేసుకొంటున్నారని. వారికి దానికి సంబంధించిన పట్టాలు కూడా ఇటీవల ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఈ పొలం సాగుచేసుకుంటున్న హరిజనులకు చాలా కాలంపరకు పట్టాలను ఇవ్వకుండా ఆక్రమంగా భూమిని దుర్వినియోగపరుస్తున్నారన్న ఆరోపణపై హెచ్చు పెనాల్టీలను విధించారని అన్నారు.

మంత్రి శ్రీ డి మునుస్వామి మొన్న ఇక్కడ రాయలసీమ దుర్భల వర్గాల అభ్యుదయ సమితిని ప్రారంభిస్తూ ఈ విషయాలను తెలియజేశారు.

రైతులపాలిటి పెన్నిధి

పరిపైరును సైట్రోలేన్ - 5జి శ్రీరామరక్ష.

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన సయానమిడ్ వారి అద్భుత సృష్టి-సైట్రోలేన్ - 5జి వాడి మీ పరిపంటను అత్యధికముగా పండించండి—

ఒక సెంటు నారుమడికి కేవలము రెండురూపాయల ఖర్చులో సైట్రోలేన్ - 5జి గుళికలు వాడి అధికోత్పత్తి గావించండి—

వివరములకు :

రామమోహన్ ఎంటర్‌ప్రైజెస్

ఏలూరురోడ్డు-విజయవాడ-520002
పార్కురోడ్డు-కర్నూలు.
మెయిన్‌రోడు-అమలాపురం.

1975 అక్టోబర్ 30 గురువారం	1975 అక్టోబర్ 31 శుక్రవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ ౫॥ దశమి: ౫॥ 10-29 మఘ: ఉ॥ 11-41 ప్రమ్మ: రా॥ 6-58 నుంచి 8-26 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ ౫॥ ఏకాదశి: ౫॥ 7-40 ద్వాదశి: రా॥ 8-57 పుష్య: ఉ॥ 9-34 వ: రా॥ 4-08 నుంచి 5-24 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

లెబనాన్ అంతర్యుద్ధం

లెబనాన్ కాపడానికి అరబ్ దేశమే కాని. తక్కిన అరబ్ దేశాలకంటె పెక్కు విధాలుగా అది భిన్నమైనది. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో దానికి స్వాతంత్ర్య మిచ్చినప్పటినుంచీ అది రాజకీయంగా దాదాపు సుస్థిరతను సాధించుకున్నది. రాజకీయపక్షాలకు స్వేచ్ఛ, పత్రికా స్వాతంత్ర్యం, ప్రేస్ యూనియన్లు మొదలైన పెక్కు ప్రజాస్వామ్య లక్షణాలు కలిగిన అరబ్ దేశం అదొక్కటే.

తక్కిన అరబ్ దేశాలకు, లెబనాన్‌కు ఇంకొక విషయంలో కూడా భేదం వున్నది. 1970 నాటి జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా సుమారుగా 28 లక్షలు కాగా, క్రైస్తవులు, ముస్లిములు ఇంచుమించుగా సమానం. లెబనాన్ ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇదే.

ఈ మతవిభేదాల సమస్యను లెబనాన్ తాను స్వాతంత్ర్యం పొందిన నాటినుంచి ఒక విధంగా పరిష్కరించడానికి ప్రయత్నించింది. ప్రెసిడెంట్ క్రైస్తవుడు కాగా, ప్రధాని ముస్లిమ్ అయివుండాలని, ఇదే విధంగా మిగిలిన ప్రభుత్వ పదవులన్నీ క్రైస్తవులకు, ముస్లిములకు మధ్య సమానంగా పంపకం కావాలని ఒక ఒప్పందం 1943 లోనే జరిగింది. ఈ ఏర్పాటు ఇటీవలి వరకు లెబనాన్‌లో అంతరంగిక శాంతిని కాపాడుతూ వచ్చింది.

అయితే, దేశంలో ఇప్పుడు ముస్లిముల జనాభా నిజంగానే పెరిగినట్టు కనిపిస్తున్నది. అందువల్ల పాత ఒప్పందం చెల్లనేరదని, తమకు అధికారంలో ఎక్కువ వాటా రావాలని ముస్లిముల వాదం. కాని, ముస్లిములు చూపించే జనాభా లెక్కలను క్రైస్తవులు తిరస్కరిస్తున్నారు.

ఈ వివాదం కొన్నేళ్ళుగా కొనసాగుతూ కడచిన ఏప్రిల్ నుంచి మతకలహాలుగా పరిణమించింది. ఇప్పుడు అంతర్యుద్ధంగా కూడా పరిణమించింది. ముస్లిములలో వామపక్షవాదులు, క్రైస్తవులలో మితవాదులు తమ తమ సొంత సైన్యాలతో, భారీ ఆయుధాలతో పరస్పరం సంఘర్షిస్తున్నారు. వారిని అదుపుచేయడం ప్రభుత్వానికి సాధ్యం కావడంలేదు. అన్ని వర్గాలనూ పలుకుబడి కలిగిన రషీద్ కరామీ ప్రధాని పదవికి పిలిచినప్పటికి, అంతర్యుద్ధం కొనసాగుతూనే వున్నది. కడచిన ఏప్రిల్ తర్వాత ఇప్పటికి ఏడు సార్లు యుద్ధవిరమణ ఒప్పందాలు కుదిరాయి, కాని, అన్నీ విఫలమైనాయి. లెబనీస్ సైన్యం, పోలీసు దళం బాగా చిన్నవి. అంతర్యుద్ధం మరీ తీవ్రం కాగలదన్న భయంతో వాటిని కూడా రంగంలోకి తీసుకు రావడానికి ప్రధాని కరామీ జంకుతున్నారు. పొడుగునగల అరబ్ దేశాల విజ్ఞప్తిగాని, పాలస్తీనా నాయకుడు అరాఫత్ కృషిగాని లెబనాన్‌లో శాంతిని స్థాపించలేకపోయాయి.

కడచిన ఏప్రిల్ నుంచీ సాగుతున్న సంఘర్షణలలో ఏడువేల మంది నిహతులు కావడమో, గాయపడడమో జరిగింది. లెబనాన్ రాజధాని బీరూత్ అరబ్ వాణిజ్యానికి కేంద్రం, విహార యాత్రా వాణిజ్యానికి కూడా కేంద్రం. ప్రస్తుతపు అంతర్యుద్ధం కారణంగా ఇప్పటికే తగ్గుముఖం పట్టిన దాని వాణిజ్య ప్రాధాన్యం పూర్తిగా తగ్గిపోగల సూచనలు కనబడుతున్నవి. విదేశీయుల నిష్క్రమణ కూడా ప్రారంభమైంది.

ఇప్పటి వరకు లెబనాన్ అరబ్ – ఇజ్రాయెలీ వివాదానికి దూరంగా, తటస్థంగా వుంటూ వచ్చింది. అయినా, రెండు మూడు లక్షల మంది పాలస్తీనా శరణార్థుల ఉనికి కారణంగా, అరబ్ గెరిల్లాల దుందుడుకు చర్యల కారణంగా దానికి ఇజ్రాయెల్ దాడుల తాకిడి తప్పడం లేదు. దీనిలోనే సతమతమవుతున్న లెబనాన్ ఇప్పటి అంతర్యుద్ధాన్ని ఏదో విధంగా తుదముట్టించకపోతే మరింతగా పతనంకావడం తప్పదు.

సంగ్రహ వార్తలు

వ్యవసాయరాష్ట్రాభివృద్ధికి అంతర్జాతీయ నిధి

రోమ్, అక్టోబరు 29— పర్వతమయ దేశాలలో ఆహారోత్పత్తిని పెంచే కృషికి పెట్టుబడుల నిమిత్తం అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధిని ఏర్పాటుచేసే విషయమై చర్చలు జరపడానికి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సంపన్న దేశాల అధికారుల సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైనది.

ఇరాన్ రాజు టర్కీ పర్యటన

అంకారా, అక్టోబరు 29— అధికార పూర్వకంగా టర్కీలో పర్యటించేందుకు ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లావి నిన్న అంకారాకు వచ్చారు. టర్కీకి ఇరాన్ పెట్రోలు సరఫరా గురించి చర్చలు జరుపుతారు.

అమెరికాచే ఘాగర్పు అణ్వాస్త్ర పరీక్ష

వాషింగ్టన్, అక్టోబర్ 29— ఈసంవత్సరంలో 12 వ టాగర్పు అణ్వాస్త్ర పరీక్షను నెవాడా ఎడారిలో అమెరికా నిన్న నిర్వహించింది.

నేపాల్‌కు చైనా ప్రశంస

టోక్యో, అక్టోబర్ 29— చైనాకు వ్యతిరేకంగా విదేశాధిపత్యాలు సాగించడానికి తమ పరిధుల ప్రాంతాలను స్థావరాలుగా ఉపయోగించుకోవడాన్ని నిరోధించేందుకు నేపాల్ ప్రకటించిన ప్రధాన సిద్ధాంతం చైనా ప్రశంసించింది.

వాల్డీమ్ క్యూబా పర్యటన

న్యూయార్క్, అక్టోబర్ 29— క్యూబాలో రెండురోజులపాటు పర్యటనకై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ బయల్దేరి 2 న హవానా చేరతారు. క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రోతో, విదేశాంగ మంత్రి రౌల్ లోతో ఆయన చర్చలు జరుపుతారు.

మహాభారత యుద్ధం వాస్తవికతపై వాదోపవాదాలు

మహాభారత యుద్ధం చారిత్రక సత్యమా? అన్న ప్రశ్న చేయడంద్వారా, ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ డి. సి. సర్కార్ ఇటీవల ఒక లేఖ్రమైన వివాదాన్ని లేవదీశారు. భారత పురావస్తు పరిశోధనా సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి. సి. లాల్, ప్రముఖ భారతీయ చరిత్రకారుడు డాక్టర్ మిరాశీ తన సందేహాన్ని ఖండించారు. కాగా, ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ హెచ్. డి. సంకాలియా, డాక్టర్ డి. సి. సర్కార్ వాదాన్ని బలపరచడంలో తన వాదం వినిపిస్తాడని అందుకున్నారు.

ఈ వివాదంలో మూడు ముఖ్యమైన ప్రశ్నలు తలెత్తాయి (1) మహాభారత యుద్ధం అనేది అసలు జరిగిందా? (2) మహాభారతం ముందా? రామాయణం ముందా? (3) రామాయణంలోని లంక ఎక్కడివుంది? మధ్యప్రదేశ్‌లోనా? లేక ఈనాటి శ్రీలంకలోనా?

అయితే, ఈ వాదోపవాదాలలో కొత్త విషయం మేమీ కనిపించదు. పాశ్చాత్య పరిశోధకులు పి. టి. కీత్, ఇ. డబ్ల్యు. హాప్కిన్స్, ఎ. బెర్, ఎ. లుడ్విస్, యూలీ, మిషెలెట్ మొదలైన నివాళు వచ్చిన అభిప్రాయాలను మంచి పీఠికవ్రాసి ముందుకు తెచ్చారే కాని వారు. కొత్త విషయాలను బయటపెట్టలేకపోయారు.

మహాభారత యుద్ధ మనేది మొదట ఒక కుటుంబ కలహమా, లేక అటవీజుల మధ్య జరిగిన తగవా అయివుంది. అది ఒక కవితారూపం పొందివుంటుందని, అక్కడినుంచి అది చిలవలు పలవలు అయి, ఇన్ని శతాబ్దాలుగా అనేకమంది కవీంద్రుల కలాలనుంచి మహాకావ్యరూపం ధరించి వుంటుందని డాక్టర్ సర్కార్ అనడం ఇక్కడ గమనార్హం. ఈ యుద్ధం అసలు జరగలేదని సర్కార్ అయినా అనడం లేదన్నది ఇక్కడ ఆలోచించాలి ఏదో ఒక దోపిడీ జరిగివుంటుంది. అయితే, అది ఇప్పటి మహాభారతంలో వర్ణించబడిన రీతిగా మహాసంగ్రామం కాకపోవచ్చునని ఆయన వాదం. మొదట జరిగిన మహాభారతయుద్ధానికి ఎన్నో చిలవలు పలవలు కల్పించబడి పుటాదున్న విషయాన్ని ఏ పండితుడు కాదనడం లేదు.

అసలు మహాభారతంలో మొదట 8800 శ్లోకాలు కలవని దానిలోనే వున్నది. అప్పుడ్లో దాన్ని "జయ" అనేవారు. తరువాత తరువాత దాన్ని 24 వేల శ్లోకాలకు విస్తరించారు. చివరికి ఇప్పటి లక్ష శ్లోకాలకు అది చేరుకున్నది.

నెహ్రూ అభిప్రాయం

మహాభారతాన్ని గురించి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఈ కింది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. "ప్రాచీన భారతానికి చెందిన వాఙ్మయం మహాభారత కావ్యాలు కొన్ని వందల సంవత్సరాలలో ఈ రూపు దాల్చివుంటాయి. అంతవరకూ వాటికి కొన్ని మార్పులు, చేర్పులు జరిగివుంటాయి. ఇంతే—అక్కడ కథ విషయాలు, అంతః కలహాలు మొదలైన వాటికి సంబంధించినవి ఈ మార్పులు, చేర్పులు. ప్రజాసామాన్యంపై ఇంతగా ఎనలేని ప్రభావాన్ని ప్రసరించే మహద్గ్రంథాలు నాకు తెలిసినంతవరకు లేవు"

"దక్షిణాదికి ఆర్యుల విస్తరణకు సంబంధించిన గాథ రామాయణం. మహాభారతంలోని కురుక్షేత్ర సంగ్రామం క్రీస్తుపూర్వం 14 వ శతాబ్దంలో జరిగినట్టు అస్పష్టంగా ధ్వనింపజేస్తూ వచ్చింది. ఆ యుద్ధంలో మొత్తం భారతదేశం ఒకటిగా ఏర్పరిచింపబడింది. దానిలో ఇప్పటి ఆఫ్ఘనిస్తాన్ (అప్పుడు గాంధారదేశం) కూడా భాగంగా ఎరిగిపోబడింది.

విదూషకీ, ధృతరాష్ట్రుని భార్యపేరు గాంధారి. అంటే గాంధార దేశీయురాలు. ఇప్పటి ఢిల్లీకి సమీపంలో ఆనాడు వుండే నగరాలు హస్తినపురం, ఇంద్రప్రస్థం భారతదేశ రాజధాని నగరాలుగా వుండేవి."

బుద్ధోపాఖ్యానం ప్రకారం మహాభారతయుద్ధం క్రీస్తుపూర్వం 3102 లో జరిగిందన్న వాదాన్ని ఆధునిక శాస్త్రీయ దృక్పథం అంగీకరించలేదు. అయితే, "మహాభారతయుద్ధం ఎప్పుడు జరిగిందో ప్రాచీన భారతదేశంలోని ప్రజలకైనా సరిగా తెలియదని డాక్టర్ సర్కార్ అన్న మాటలో కూడా పటుత్వం లేదు.

ఒక సంఘటన ఎప్పుడు జరిగిందో మనకు సరిగా తెలియనంత మాత్రాన అది అసలు జరగలేదని భావించినట్లయితే, ప్రపంచంలో చాలా ప్రాచీన సంఘటనలు అసలు జరగలేదని భావించవలసి వస్తుంది. ఎందువల్లనంటే, కవిచిన అదు వందల సంవత్సరాల చరిత్ర తప్పితే, అంతకు పూర్వపు చరిత్ర మనకు సరిగా, అచ్చంగా లేదే లేదో సరిగా తెలియదు.

వలంబరి మహాభారతం నాటికి మహాభారతంలో [illegible] స్పష్టమవుతున్నది. [illegible] 200 సంవత్సరాల [illegible] "జయ" కూడా [illegible] యుధిష్ఠిరుడు మొదలైన [illegible]

అయితే, ప్రాచీన [illegible] మాత్రం ఎక్కడా మహాభారత [illegible] కాదు. కాని, ప్రసిద్ధి [illegible] (క్రీస్తు పూర్వం 2000 [illegible] దేశంలో పాండవదాతా వున్నట్లు చెప్పుకున్నారు. అశోక చక్రవర్తి శాసనాలలో కూడా ఇప్పటి మహాభారతపు ప్రసక్తి కానవస్తుంది.

కురుక్షేత్ర యూనివర్సిటీ చరిత్ర శాఖాధిపతి ప్రొఫెసర్ వి.ఎస్. దర్తా ఒక ప్రశ్న వేశారు— కురుక్షేత్ర యుద్ధం అసత్యమైతే, పురాణాలలో అతడువారి కౌరవుల వారసులనంటి ఎక్కడ కనిపించడమేమి? పాండవ మధ్యయుగానికి అట్టడుగున వంతి ప్రసక్తే కనిపించదేమి?

ఇప్పటి కర్నూల్ జిల్లాలోని పానిపట్టు, కురుక్షేత్రం అయివుండాలి. మహాభారత పోరాటం, కర్ణుని పేజులో ఎర్పడిందే ఈ కర్నూల్ ప్రాంతమని చెప్పవచ్చు. కురుక్షేత్రంకూడా కురురాజు పేరిట ఎర్పడింది. అదునుచుంచే కౌరవ వంశం ఎర్పడింది.

మహాభారతంలో పేర్కొనబడిన దాదాపు 30 నగరాలను— ముఖ్యంగా పాండవులు కౌరవులను కోరిన హస్తినపురం (ఢిల్లీ పక్కన) ఇంద్రప్రస్థం (ఢిల్లీలోని ఆధునిక పురాణ ఢిల్లా) దాగ్ పత్, బనావా, పానిపట్ లను—ఇటీవల పురావస్తు శాస్త్రవేత్తలు తవ్వకాలలో కనుగొన్నారు. భూమి రెండవ, మూడవ పొరలలో ఆనాడు బ్రహ్మాండమైన వరదలు వచ్చిన సూచనలు గోచరించాయి. హస్తినపురంలో విపరీతంగా వరదలు రావడంవల్ల పాండవుల ఆనవాలంగా వైన నిదాక్షి తన రాజధానిని కౌశాంబికి మార్చాలన్న పురాణగాథ ఇందువల్ల బలపడుతున్నది.

అయితే, ఒక విషయం మాత్రం నిజం. మహాభారతంలో పేర్కొనబడిన స్థిరాలలో జరిగిన త్రవ్వకాలలో మహాభారత కాలంనాటి చెప్పుకోదగిన నిర్మాణా లేమీ బయల్పడలేదు. కాగా, పాత వాదనలను పునఃపరిశీలనం చేయడంకంటె ఆ మహాయుద్ధాన్ని గురించిన వాఙ్మయాలను నేకరించడానికి పెద్దపెట్టున పరిశోధనలు, త్రవ్వకాలు జరగాలి. అంతవరకు వాదోపవాదాలవల్ల ప్రయోజనం లేదు.

ఏలూరు లేఖ

మునిసిపాలిటీలో 5 వేల ఇళ్లకు పన్ను విధించని స్థితి

ఏలూరు మునిసిపాలిటీలో 16 వేల ఇళ్ళు వున్నవాటిలో 11 వేలమంది ఇళ్ళ యజమానులు మాత్రమే పన్నులు చెల్లిస్తున్నారని. దీనివల్ల అయిదేళ్ల ఇళ్ళపన్ను పెరింపు జరిగకపోవడం రాబడిలేమైన విషయమని. వాటి విషయమై తగిన చర్యలు గైకొనగలమని ఇటీవల జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో కొత్త కమిషనర్ శ్రీ రాజమండ్రాప్రసాద్ చెప్పడంతారు.

ప్రస్తుతం ఇళ్ళపన్నుద్వారా 17 లక్షల రూపాయలు వస్తున్నవని. ఇతరమునిసిపాలిటీలలో పోల్చిచూస్తే ఈ పన్ను చాలా తక్కువగా వున్నదని అన్నారు. కనీసం ప్రతి యింటికి మూడు నెలకు అర్థ పన్నుగా పుంచివలసిన అవసరం కలదని అన్నారు.

మునిసిపాలిటీ ఆదాయం 60 లక్షల రూపాయలు కాగా, నీళ్ళపన్ని వస్తుం 50 లక్షలు అని. ఈ అయిదు లక్షల రూపాయల మిగులులో పట్టణం ఏ మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సాధ్యమైన విషయమేనా అని ఆయన ప్రశ్నించారు. మునిసిపాలిటీ ఆదాయం అభివృద్ధి చెందేందుకు తగిన సూచనలను చేయాలని పత్రికలను కోరారు.

మునిసిపాలిటీ పరిస్థితి విరంగా దుర్భరమైనదని పత్రికలు వ్రాసిన విషయాన్ని ఆయన విపరీతమైనదని. మునిసిపల్ చైతన్యాన్ని లాగేందుకు 22 మంది కలవని అందులో ఐదు ఏళ్ళు మునిసిపలిటీ, వాటికి పెరగినాను నెలకు నాలుగు వేల వ్యయపర్చడం జరుగుతున్నదని. ఈ వ్యయాన్ని అరికట్టవలసివుంటుంది. ఆ ఎత్తున అమ్మివేసి వాటిస్థానే ఒక కొత్త ట్రాక్టరును కొనడంవల్ల దుర్వ్యయం తగ్గగలదని అన్నారు.

పట్టణంలో అయిదు మునిసిపల్ ఆసుపత్రులు వున్నాయి. వాటి నిర్వహణకు సాలీనా 88000 రూపాయలు వ్యయపరుస్తున్నారని అన్నారు. ఎనిమిదివేల రూపాయలు మందులను వ్యాధిగ్రస్తులకు అందచేయడానికి 88 వేలు నిర్వహించిన ఖర్చు అవసరమా అని అన్నారు. అయితే ఆసుపత్రులను ఒకే ఒక ఆసుపత్రిగా మార్చి, నిర్వహించి వ్యయాన్ని తగ్గించ గలందులకు చర్యలు గైకొంటామని అన్నారు.

మునిసిపల్ రైటింగ్ విషయం ప్రస్తావించి ప్రస్తుతం పట్టణంలో 18 వందల వీధి దీపాలు వున్నాయని, వాటిలో అధిక భాగం దీపాలు వెలగడం లేదని. అందుకుగాను అయిదు వేల రూపాయల విలువైన ట్యూబులైట్లను, బల్బులను కొనవలసిన అవసరం వుందని అన్నారు.

రోడ్ల దుస్థితిని వివరిస్తూ ఈ సంవత్సరం రోడ్ల అభివృద్ధికి నాలుగు లక్షలు కేటాయించడం జరిగిందని. ప్రస్తుతానికి ఒక లక్ష రూపాయలు వ్యయపరచడం జరిగిందని. మిగతా మూడు లక్షల రూపాయలను పెండ్లు పంచడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రోడ్ల విషయంలో ఇంతకంటె ఏమీ చేయలేమని అన్నారు. పాత రోడ్లమీద వున్న పూటీ గోతులను పూడ్చడానికి తగు చర్యలు గైకొనగలమని ఆయన హామీ యిచ్చారు.

పట్టణ పారిశుద్ధ్యం విషయం ప్రస్తావించి— పారిశుద్ధ్యం దుర్భరంగా వున్నమాట నిజమేనని అన్నారు. అలోగ్య సిబ్బంది లోటు ఉండడం ఎడు గంటలకు ఎవరికో వచ్చేవారని. దానికి బదులుగా ఉదయం అరు గంటలకే రావాలని వారిని ఆదేశిస్తామని. ఇకనుంచి తాము ప్రతి వీధి వారీగా తిరిగి పరిస్థితిని మెరుగుపరచేందుకు శ్రద్ధవహించగలమని ఆయన పేర్కొన్నారు.

మెయిన్ రోడ్లపైవున్న ఆక్రమణలను, మార్కెట్టులోని ఆక్రమణలను తొలగించి కొంతవరకు ఆయా ప్రాంతాలు విశాలంగా వుంచేటట్టు చూడగలమని ఆయన అన్నారు.

'మీ పాపులను సొంతం చేసుకొనండి' అనే పథకాన్ని అమలుజరిపి, మునిసిపల్ ఖాళీ స్థలాలలోను, కాల్వగట్టుపైన, బస్టాండ్‌లోను వ్యాపారాన్ని నిర్వహించడానికి సూతనంగా భవనాలనిర్మాణాన్ని చేపట్టగలమని. అందువల్ల మునిసిపాలిటీకి ఆదాయం అభివృద్ధి చెందేందుకు తగిన సూచనలను చేయాలని పత్రికలను కోరారు.

మునిసిపాలిటీ పరిస్థితి విరంగా దుర్భరమైనదని పత్రికలు వ్రాసిన విషయాన్ని ఆయన విపరీతమైనదని. మునిసిపల్ చైతన్యాన్ని లాగేందుకు 22 మంది కలవని అందులో ఐదు ఏళ్ళు మునిసిపలిటీ, వాటికి పెరగినాను నెలకు నాలుగు వేల వ్యయపర్చడం జరుగుతున్నదని. ఈ వ్యయాన్ని అరికట్టవలసివుంటుంది. ఆ ఎత్తున అమ్మివేసి వాటిస్థానే ఒక కొత్త ట్రాక్టరును కొనడంవల్ల దుర్వ్యయం తగ్గగలదని అన్నారు.

పట్టణంలో అయిదు మునిసిపల్ ఆసుపత్రులు వున్నాయి. వాటి నిర్వహణకు సాలీనా 88000 రూపాయలు వ్యయపరుస్తున్నారని అన్నారు. ఎనిమిదివేల రూపాయలు మందులను వ్యాధిగ్రస్తులకు అందచేయడానికి 88 వేలు నిర్వహించిన ఖర్చు అవసరమా అని అన్నారు. అయితే ఆసుపత్రులను ఒకే ఒక ఆసుపత్రిగా మార్చి, నిర్వహించి వ్యయాన్ని తగ్గించ గలందులకు చర్యలు గైకొంటామని అన్నారు.

మునిసిపల్ రైటింగ్ విషయం ప్రస్తావించి ప్రస్తుతం పట్టణంలో 18 వందల వీధి దీపాలు వున్నాయని, వాటిలో అధిక భాగం దీపాలు వెలగడం లేదని. అందుకుగాను అయిదు వేల రూపాయల విలువైన ట్యూబులైట్లను, బల్బులను కొనవలసిన అవసరం వుందని అన్నారు.

రోడ్ల దుస్థితిని వివరిస్తూ ఈ సంవత్సరం రోడ్ల అభివృద్ధికి నాలుగు లక్షలు కేటాయించడం జరిగిందని. ప్రస్తుతానికి ఒక లక్ష రూపాయలు వ్యయపరచడం జరిగిందని. మిగతా మూడు లక్షల రూపాయలను పెండ్లు పంచడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రోడ్ల విషయంలో ఇంతకంటె ఏమీ చేయలేమని అన్నారు. పాత రోడ్లమీద వున్న పూటీ గోతులను పూడ్చడానికి తగు చర్యలు గైకొనగలమని ఆయన హామీ యిచ్చారు.

పట్టణ పారిశుద్ధ్యం విషయం ప్రస్తావించి— పారిశుద్ధ్యం దుర్భరంగా వున్నమాట నిజమేనని అన్నారు. అలోగ్య సిబ్బంది లోటు ఉండడం ఎడు గంటలకు ఎవరికో వచ్చేవారని. దానికి బదులుగా ఉదయం అరు గంటలకే రావాలని వారిని ఆదేశిస్తామని. ఇకనుంచి తాము ప్రతి వీధి వారీగా తిరిగి పరిస్థితిని మెరుగుపరచేందుకు శ్రద్ధవహించగలమని ఆయన పేర్కొన్నారు.

మెయిన్ రోడ్లపైవున్న ఆక్రమణలను, మార్కెట్టులోని ఆక్రమణలను తొలగించి కొంతవరకు ఆయా ప్రాంతాలు విశాలంగా వుంచేటట్టు చూడగలమని ఆయన అన్నారు.

'మీ పాపులను సొంతం చేసుకొనండి' అనే పథకాన్ని అమలుజరిపి, మునిసిపల్ ఖాళీ స్థలాలలోను, కాల్వగట్టుపైన, బస్టాండ్‌లోను వ్యాపారాన్ని నిర్వహించడానికి సూతనంగా భవనాలనిర్మాణాన్ని చేపట్టగలమని. అందువల్ల మునిసిపాలిటీకి ఆదాయం అభివృద్ధి చెందేందుకు తగిన సూచనలను చేయాలని విలేకరులను కోరారు.

మునిసిపాలిటీ పరిస్థితి విరంగా దుర్భరమైనదని పత్రికలు వ్రాసిన విషయాన్ని ఆయన విపరీతమైనదని. మునిసిపల్ చైతన్యాన్ని లాగేందుకు 22 మంది కలవని అందులో ఐదు ఏళ్ళు మునిసిపలిటీ, వాటికి పెరగినాను నెలకు నాలుగు వేల వ్యయపర్చడం జరుగుతున్నదని. ఈ వ్యయాన్ని అరికట్టవలసివుంటుంది. ఆ ఎత్తున అమ్మివేసి వాటిస్థానే ఒక కొత్త ట్రాక్టరును కొనడంవల్ల దుర్వ్యయం తగ్గగలదని అన్నారు.

పట్టణంలో అయిదు మునిసిపల్ ఆసుపత్రులు వున్నాయి. వాటి నిర్వహణకు సాలీనా 88000 రూపాయలు వ్యయపరుస్తున్నారని అన్నారు. ఎనిమిదివేల రూపాయలు మందులను వ్యాధిగ్రస్తులకు అందచేయడానికి 88 వేలు నిర్వహించిన ఖర్చు అవసరమా అని అన్నారు. అయితే ఆసుపత్రులను ఒకే ఒక ఆసుపత్రిగా మార్చి, నిర్వహించి వ్యయాన్ని తగ్గించ గలందులకు చర్యలు గైకొంటామని అన్నారు.

మునిసిపల్ రైటింగ్ విషయం ప్రస్తావించి ప్రస్తుతం పట్టణంలో 18 వందల వీధి దీపాలు వున్నాయని, వాటిలో అధిక భాగం దీపాలు వెలగడం లేదని. అందుకుగాను అయిదు వేల రూపాయల విలువైన ట్యూబులైట్లను, బల్బులను కొనవలసిన అవసరం వుందని అన్నారు.

రోడ్ల దుస్థితిని వివరిస్తూ ఈ సంవత్సరం రోడ్ల అభివృద్ధికి నాలుగు లక్షలు కేటాయించడం జరిగిందని. ప్రస్తుతానికి ఒక లక్ష రూపాయలు వ్యయపరచడం జరిగిందని. మిగతా మూడు లక్షల రూపాయలను పెండ్లు పంచడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రోడ్ల విషయంలో ఇంతకంటె ఏమీ చేయలేమని అన్నారు. పాత రోడ్లమీద వున్న పూటీ గోతులను పూడ్చడానికి తగు చర్యలు గైకొనగలమని అన్నారు.

పట్టణ పారిశుద్ధ్యం విషయం ప్రస్తావించి— పారిశుద్ధ్యం దుర్భరంగా వున్నమాట నిజమేనని అన్నారు. అలోగ్య సిబ్బంది లోటు ఉండడం ఎడు గంటలకు ఎవరికో వచ్చేవారని. దానికి బదులుగా ఉదయం అరు గంటలకే రావాలని వారిని ఆదేశిస్తామని. ఇకనుంచి తాము ప్రతి వీధి వారీగా తిరిగి పరిస్థితిని మెరుగుపరచేందుకు శ్రద్ధవహించగలమని అన్నారు.

మెయిన్ రోడ్లపైవున్న ఆక్రమణలను, మార్కెట్టులోని ఆక్రమణలను తొలగించి కొంతవరకు ఆయా ప్రాంతాలు విశాలంగా వుంచేటట్టు చూడగలమని అన్నారు.

'మీ పాపులను సొంతం చేసుకొనండి' అనే పథకాన్ని అమలుజరిపి, మునిసిపల్ ఖాళీ స్థలాలలోను, కాల్వగట్టుపైన, బస్టాండ్‌లోను వ్యాపారాన్ని నిర్వహించడానికి సూతనంగా భవనాలనిర్మాణాన్ని చేపట్టగలమని. అందువల్ల మునిసిపాలిటీకి ఆదాయం అభివృద్ధి చెందేందుకు తగిన సూచనలను చేయాలని విలేకరులను కోరారు.

మునిసిపాలిటీ పరిస్థితి విరంగా దుర్భరమైనదని పత్రికలు వ్రాసిన విషయాన్ని ఆయన విపరీతమైనదని. మునిసిపల్ చైతన్యాన్ని లాగేందుకు 22 మంది కలవని అందులో ఐదు ఏళ్ళు మునిసిపలిటీ, వాటికి పెరగినాను నెలకు నాలుగు వేల వ్యయపర్చడం జరుగుతున్నదని. ఈ వ్యయాన్ని అరికట్టవలసివుంటుంది. ఆ ఎత్తున అమ్మివేసి వాటిస్థానే ఒక కొత్త ట్రాక్టరును కొనడంవల్ల దుర్వ్యయం తగ్గగలదని అన్నారు.

పట్టణంలో అయిదు మునిసిపల్ ఆసుపత్రులు వున్నాయి. వాటి నిర్వహణకు సాలీనా 88000 రూపాయలు వ్యయపరుస్తున్నారని అన్నారు. ఎనిమిదివేల రూపాయలు మందులను వ్యాధిగ్రస్తులకు అందచేయడానికి 88 వేలు నిర్వహించిన ఖర్చు అవసరమా అని అన్నారు. అయితే ఆసుపత్రులను ఒకే ఒక ఆసుపత్రిగా మార్చి, నిర్వహించి వ్యయాన్ని తగ్గించ గలందులకు చర్యలు గైకొంటామని అన్నారు.

మునిసిపల్ రైటింగ్ విషయం ప్రస్తావించి ప్రస్తుతం పట్టణంలో 18 వందల వీధి దీపాలు వున్నాయని, వాటిలో అధిక భాగం దీపాలు వెలగడం లేదని. అందుకుగాను అయిదు వేల రూపాయల విలువైన ట్యూబులైట్లను, బల్బులను కొనవలసిన అవసరం వుందని అన్నారు.

రోడ్ల దుస్థితిని వివరిస్తూ ఈ సంవత్సరం రోడ్ల అభివృద్ధికి నాలుగు లక్షలు కేటాయించడం జరిగిందని. ప్రస్తుతానికి ఒక లక్ష రూపాయలు వ్యయపరచడం జరిగిందని. మిగతా మూడు లక్షల రూపాయలను పెండ్లు పంచడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రోడ్ల విషయంలో ఇంతకంటె ఏమీ చేయలేమని అన్నారు. పాత రోడ్లమీద వున్న పూటీ గోతులను పూడ్చడానికి తగు చర్యలు గైకొనగలమని అన్నారు.

పట్టణ పారిశుద్ధ్యం విషయం ప్రస్తావించి— పారిశుద్ధ్యం దుర్భరంగా వున్నమాట నిజమేనని అన్నారు. అలోగ్య సిబ్బంది లోటు ఉండడం ఎడు గంటలకు ఎవరికో వచ్చేవారని. దానికి బదులుగా ఉదయం అరు గంటలకే రావాలని వారిని ఆదేశిస్తామని. ఇకనుంచి తాము ప్రతి వీధి వారీగా తిరిగి పరిస్థితిని మెరుగుపరచేందుకు శ్రద్ధవహించగలమని అన్నారు.

మెయిన్ రోడ్లపైవున్న ఆక్రమణలను, మార్కెట్టులోని ఆక్రమణలను తొలగించి కొంతవరకు ఆయా ప్రాంతాలు విశాలంగా వుంచేటట్టు చూడగలమని అన్నారు.

'మీ పాపులను సొంతం చేసుకొనండి' అనే పథకాన్ని అమలుజరిపి, మునిసిపల్ ఖాళీ స్థలాలలోను, కాల్వగట్టుపైన, బస్టాండ్‌లోను వ్యాపారాన్ని నిర్వహించడానికి సూతనంగా భవనాలనిర్మాణాన్ని చేపట్టగలమని. అందువల్ల మునిసిపాలిటీకి ఆదాయం అభివృద్ధి చెందేందుకు తగిన సూచనలను చేయాలని విలేకరులను కోరారు.

మునిసిపాలిటీ పరిస్థితి విరంగా దుర్భరమైనదని పత్రికలు వ్రాసిన విషయాన్ని ఆయన విపరీతమైనదని. మునిసిపల్ చైతన్యాన్ని లాగేందుకు 22 మంది కలవని అందులో ఐదు ఏళ్ళు మునిసిపలిటీ, వాటికి పెరగినాను నెలకు నాలుగు వేల వ్యయపర్చడం జరుగుతున్నదని. ఈ వ్యయాన్ని అరికట్టవలసివుంటుంది. ఆ ఎత్తున అమ్మివేసి వాటిస్థానే ఒక కొత్త ట్రాక్టరును కొనడంవల్ల దుర్వ్యయం తగ్గగలదని అన్నారు.

పట్టణంలో అయిదు మునిసిపల్ ఆసుపత్రులు వున్నాయి. వాటి నిర్వహణకు సాలీనా 88000 రూపాయలు వ్యయపరుస్తున్నారని అన్నారు. ఎనిమిదివేల రూపాయలు మందులను వ్యాధిగ్రస్తులకు అందచేయడానికి 88 వేలు నిర్వహించిన ఖర్చు అవసరమా అని అన్నారు. అయితే ఆసుపత్రులను ఒకే ఒక ఆసుపత్రిగా మార్చి, నిర్వహించి వ్యయాన్ని తగ్గించ గలందులకు చర్యలు గైకొంటామని అన్నారు.

మునిసిపల్ రైటింగ్ విషయం ప్రస్తావించి ప్రస్తుతం పట్టణంలో 18 వందల వీధి దీపాలు వున్నాయని, వాటిలో అధిక భాగం దీపాలు వెలగడం లేదని. అందుకుగాను అయిదు వేల రూపాయల విలువైన ట్యూబులైట్లను, బల్బులను కొనవలసిన అవసరం వుందని అన్నారు.

రోడ్ల దుస్థితిని వివరిస్తూ ఈ సంవత్సరం రోడ్ల అభివృద్ధికి నాలుగు లక్షలు కేటాయించడం జ

నగరంలో ఇల్లు కూలి ఇద్దరి దుర్మరణం

హైదరాబాద్, అక్టోబరు 29— రాత్రి నగరంలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనలలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. కూలిపోయిన ఈ ఇంటి శిథిలాలలో చిక్కుకున్న ఎనిమిది సంవత్సరాల బాలుడొకనిని మున్సిపల్ అధికారులు బయటికి తీసి చికిత్సకై ఉస్మానియా ఆస్పత్రికి పంపారు.

మరణించిన వారి కుటుంబాలకు మునిసిపల్ కార్పొరేషన్ వెయ్యి రూపాయలు చొప్పున ధన సహాయం అందచేసింది.

మరణించిన వారి పేర్లు: శ్రీపతి అప్పర్ (35), మాస్టర్ హైదర్, ఈ ఇద్దరితో కలిసి ఇటీవల భారీ వర్షాల మూలంగా నగరంలో మరణించిన వారి సంఖ్య 27కు పెరిగింది.

నగరంలో కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న దాదాపు 400 ఇళ్ళను కార్పొరేషన్ ముందు జాగ్రత్తచర్యగా కూల్చివేసింది.

ఇటీవలి జనరేటర్ పేలుళ్లలో మార్పులు

న్యూఢిల్లీ, అక్టోబరు 29— దేశానికి రెండు మార్గాలు నిర్మించే ఇటీవలి జనరేటర్ ఎక్స్‌ప్లోషన్ కేసులు మూడిన్ నుంచి నికిరిదాబాద్‌కు ఎడమయం 5—55 కుదురుగా దూరం ఏడు గంటలకు ఉదయాలదేరుతుంది. ఈ మార్పు నవంబరు మూడవ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

245 లక్షల ఖర్చుతో చాగల్నాడు గ్రామాలకు మంచినీటి పథకం

—నవంబర్ 11వ తేదీన శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29— పండుగ రోజుతో ఏడాదిలోపల పంచాయతీరాజ్ పథకాలు పండుగోదావరి జిల్లాలో చాగల్నాడు ప్రాంతానికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించే నిమిత్తం 2.45 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ యక్కలాపు లక్ష్మణదాసు నేడిక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే నెల 11వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ పథకానికి శంకుస్థాపన చేస్తారని అన్నారు.

చిరకాలంగా మంచినీటి సరఫరాకై కటకటపడుతున్న ఈ గ్రామాల సమస్య ఈ పథకంద్వారా పరిష్కారమవుతుంది.

కర్నూలుజిల్లా నందికొట్కూరు మంచి నీటి సరఫరాపథకానికి కూడా అక్టోబరు 31వ తేదీన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని, ఈ పథకం అమలయిన 12 లక్షలు ఖర్చుకాగలదని అయన పేర్కొన్నారు.

19 రోజులపాటు జరిగే పంచాయతీరాజ్ రజతోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ శ్రీలక్ష్మణదాసు, నవంబరు ఒకటవ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య అధ్యక్షత వహిస్తారని, రజతోత్సవాల అఖిల భారత సంఘం కన్వీనర్ శ్రీ జి. వి. పూరి ప్రసంగిస్తారని చెప్పారు.

పంచాయతీరాజ్ రాష్ట్ర మంత్రి స్వాగతోపన్యాసం చేస్తారు. సినీనటుడు, నిర్మాత శ్రీ చలం, ఆయన బృందం సమర్పించే సాంస్కృతిక కార్యక్రమంతో ప్రారంభోత్సవసభ ముగుస్తుంది.

రజతోత్సవ సంవత్సరంలో హైదరాబాద్‌లో 20 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ షెడ్లను నిర్మిస్తారు.

పుష్కర్ కార్పొరేషన్‌కు అదనపు సిబ్బంది

నియామకానికై అనుమతి

హైదరాబాద్, అక్టోబరు 29— రాష్ట్రంలో రైతులు నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుగాను అవసరమైన సిబ్బందిని నియమించుకొనడానికి పుష్కర్ కార్పొరేషన్‌కు అనుమతి లభించినట్టు నేడిక్కడ వెల్లడైనది.

ప్రస్తుతం ఎఫ్.సి.ఐ. ప్రాంతీయ కార్యాలయం క్రింద మూడువేలమంది రాష్ట్రంలో పనిచేస్తున్నారు.

ధాన్యం ధరలు సుదూరధర స్థాయి కంటె తగ్గిన ప్రాంతాలలో మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేసేనిమిత్తం ఎఫ్.సి.ఐ. సర్వులు గైకొంటున్నది. పరిమిత కోటాలు పూర్తయిన తర్వాత రాష్ట్రంలోని 11 జిల్లాలలో కొనుగోలు కేంద్రాల సంఖ్యను 265 కి పెంచాలని ఎఫ్.సి.ఐ. యోచిస్తున్నది.

అదనపు సిబ్బందిని నియమించుకొని, అవసరమైనన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్న దృష్ట్యా రైతులు తక్కువ ధరలకు ధాన్యం అమ్ముకొనవలసిన పరిస్థితి ఉండకూడదని అధికార ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు.

పాల్వంచ వద్ద స్పాంజి ఐరన్‌ఫ్యాక్టరీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29— ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ అనుబంధ సంస్థ అయిన స్పాంజి ఐరన్ ఇండియా లిమిటెడ్, బహుళరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం సంస్థ ఆర్థిక సహాయంతో ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం దగ్గర పాల్వంచలో ఒక స్పాంజి ఐరన్ ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నట్టు నేడిక్కడ ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను గురించి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని బహుళరాజ్య సమితి దేశాల అభివృద్ధి సంస్థ సమకూరుస్తున్నది. ఈ సంస్థ తమ సహాయాన్ని ఇటీవలే 15 లక్షల డాలర్లనుంచి 40 లక్షల డాలర్లకు పెంచింది.

ఫ్యాక్టరీ స్థలంలో సివిల్ వర్క్సు జరుగుతున్నాయి. ఇంజనీరింగ్ పనులను ఎం. ఎస్. దస్తూర్ కంపెనీ చేపట్టింది. 1977 ఆఖరున ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించగలదని అంచనా వేస్తున్నారు.



హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

ఇంటి పునాదులలో బంగారం కడియాలు

ఉపకమండలం, అక్టోబరు 28 — ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో విమానినగూడి వద్ద గృహ నిర్మాణానికై పునాదులు త్రవ్వుతుండగా సుమారు 30 వేల రూపాయల విలువగల మూడు బంగారు కడియాలు బయటపడినవి.

కంట్రాక్టరు వాటినితహసిల్‌దారుకు అప్పగించారు. రాష్ట్రపురావస్తుశాఖకు ఈ విషయం తెలియచేయగలమని అధికారులు తెలిపారు.

ఇండియాకు ఆరువేల యుగొస్లావ్ ట్రాక్టర్లు

బెల్గ్రేడ్, అక్టోబర్ 29— ఇండియాకు ఆరువేల ట్రాక్టర్ల సప్లయికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జరిగినట్టు స్థానిక పత్రిక 'బోర్బా' నిన్న ప్రకటించింది.

వచ్చే ఏడాది సప్లయి కానున్న ఈ ట్రాక్టర్ల విలువ 2.1 కోట్ల డాలర్లు ఉండగలదని అంచనా.

కామన్వెల్త్ మ్యూజియంలో వస్తువా?

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 — కామన్వెల్త్ మ్యూజియంలోని వస్తువా?

కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌పాల్ నేడిక్కడ కామన్వెల్త్ పార్లమెంటరీ సహాసభలో ప్రసంగిస్తూ ఈ ప్రశ్న వేశారు.

విస్తారపాటు కలిగించే బృహత్తర కార్యకలాపాలను తలపెట్టనందున, చేసిన కృషిని గురించి ప్రచారం చేసుకోనందున "కామన్వెల్త్ చెప్పుకోతగినదేమీ చేయలేదనే" అభిప్రాయం ఉన్నదని, తన ప్రశ్నకు తానే సమాధానం చెప్పారు.

"కామన్వెల్త్ మ్యూజియంలోని వస్తువని, పురాతన సౌదమని, సాంప్రదాయికంగా కుటుంబమంతా చేరి జరుపుకొనే వేడుక అని కామన్వెల్త్ దేశాలలో ప్రజానీకం అమాయకంగా భావించే ప్రమాదం వున్నది."

ఇలాంటి అపోహలకు ఆస్కారం లేకుండాచేయడం చాలా ముఖ్యమని అయన అన్నారు.

కామన్వెల్త్ అనేది మ్యూజియంలోని వస్తువు కాదు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో ప్రముఖపాత్ర నిర్వహించగల చైతన్యవంతమైన, శక్తివంతమైన సమాఖ్య అని అయన వర్ణించారు.

ఎన్నో అపోహలు, అనుమానాలు, సంశయాలు అవరించి ఉన్నప్పటికి, పర్యవేక్షణ అవసరాలకు అనుగుణంగా క్రియాశీలకమైన వివిధ కార్యక్రమాలను అమలుజరిపినందువల్లనే కామన్వెల్త్ సమగ్రత కొనసాగినదని అయన అన్నారు.

కామన్వెల్త్ చరిత్రలో మొదటి పావు శతాబ్దం, అనిశ్చితంగా, కొన్ని సమయాలలో ప్రమాదభరితంగా గడచింది. ఆ కాలంలో కామన్వెల్త్ ఎంతో సంకోచంతో వ్యవహరించింది అని అయన అన్నారు.

అదంతా ఇప్పుడు గతించింది. నిర్దుష్టమైన స్వరూప స్వభావాలతో, పరిమితులను, శక్తిపాటవాల గురించిన వాస్తవికమైన అవగాహనవల్ల జనించిన ఆత్మవిశ్వాసంతో కామన్వెల్త్ ఆవిర్భవించిందని అయన అన్నారు.

పెట్రోలు బంకులలో మందుల విక్రయం

బొంబాయి, అక్టోబరు 28— గ్రామీణ ప్రాంతాలలోని 11000 పెట్రోలు బంకులన్నింటిలో పేద ప్రజలకు ఔషధాలు, పైపులు, ట్యూబులు మరక వస్త్రాల విక్రయానికి వీలుగా ఏర్పాట్లను దశలవారీగా చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి శ్రీ మాలవీయ తెలియచేశారు.

మొట్టమొదట ఇండో—బర్మా పెట్రోలియం సంస్థ నవంబరు ఆఖరునాటికి ఇటువంటి కేంద్రాలను 20 ప్రారంభిస్తుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 40 కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తుంది అని శ్రీ మాలవీయ చెప్పారు.

పేరరు ఈ కేంద్రాలలో కొనుగోలు చేయడానికి వీలుగా వారికి గుర్తింపు కార్డులు ఇస్తారు.

మహారాష్ట్ర ఋణ విమోచనపు ఆర్డినెన్స్ అమలు నిలుపుదల: సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— మహారాష్ట్ర గవర్నర్ ఈ సంవత్సరం ఆగస్టు 22వ తేదీన జారీచేసిన ఋణ విమోచనపు ఆర్డినెన్స్‌లోని నిబంధనల అమలునుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరోధిస్తూ సుప్రీంకోర్టు నేడు ఇంజంక్షన్ ఉత్తర్వు పరిచేసింది.

బొంబాయికి చెందిన 31 మంది వడ్డీ వ్యాపారులు ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ రీత్యా చెల్లనేరదని సవాలుచేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇట్టి ఆదేశం ఇచ్చింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, మరి ఇద్దరు న్యాయమూర్తులు శ్రీ కె. కె. మాథ్యూ, శ్రీ ఎన్. ఎల్. అంత్యాలియాలతో కూడిన కోర్టుబెంచి ఈ మేరకు ఉత్తర్వు జారీచేసింది.

ఈ కేసులోని పిటిషనర్లు లైసెన్సులలో వడ్డీవ్యాపారం చేసుకునేవారు.

బొంబాయి వడ్డీ వ్యాపారుల చట్టం కింద అధికారులకు తమ వ్యాపారం వివరాలను, తాకట్టుపెట్టుకొన్న వస్తువుల లోగిట్టాను తెలుపవలసిన పిటిషనర్లు హామీ ఇచ్చినమేరకు కోర్టు ఇట్టి నిర్ణయం చేసింది.

ఈ కేసు విచారణ జరిపి, దాని నిర్ణయాన్ని ప్రకటించేవరకు తమవద్ద తాకట్టుపెట్టిన వస్తువులను అమ్మలేమనికూడా పిటిషనర్లు హామీనిచ్చారు.

లెవెల్ క్రాసింగ్ ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలు

హైదరాబాద్, అక్టోబరు 28— చిత్తూరు జిల్లాలోని సర్వాపురం లెవెల్ క్రాసింగ్ వద్ద ఒక గుడ్సు రైలు విన్న ఒకకారును ఢీకొన్న వలితంగా తొమ్మిదుగురు గాయపడ్డారు.

వీరందరిని చికిత్సకై దగ్గరలోని ఆస్పత్రికి చేర్చడం జరిగిందని, వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుందని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గార్డు హత్యకేసులో అచూకీకి పోలీసు కుక్కల వినియోగం

హైదరాబాద్, అక్టోబర్ 28— నిన్న జరిగిన పూనా - హైదరాబాద్ ప్యాసింజరు గార్డు హత్య కేసులో హంతకుల పట్టివేతకుగాను పోలీసు కుక్కలను వినియోగించడం జరిగినట్టు అధికారులు నేడు వెల్లడించారు.

నిన్న ట్రేక్‌వాల్‌లో దుండగులు ప్రవేశించి డబ్బు సంచులను విప్పి 18 వేల రూపాయల రైల్వే సొమ్మును అపహరించారు.

పరిశీలించిన గార్డు బటుందానికి రైల్వేలో తరువున, సిబ్బంది సంఖ్యా తరువున, రెండు వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియాసహాయంగా ఇవ్వడం జరిగింది.

ఈయన మృతదేహాన్ని నేడు సికింద్రాబాద్ స్టేషన్‌కు రీసుకొని వచ్చినప్పుడు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరుతో సహా పలువురు అధికారులు హాజరై తమ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.

రవాణా ఛార్జీలలో 10 శాతం తగ్గింపు

గుంటూరు జిల్లా లారీ యజమానుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 28— గుంటూరు జిల్లా లారీ యజమానుల సంఘం. విజయవాడ లారీ యజమానుల సంఘం నిన్న ఇక్కడ సంయుక్త సమావేశం జరిపాయి.

జిల్లా సప్లయి అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రస్తుతంవున్న రవాణా ఛార్జీలను 10 శాతం తగ్గించుకొనడానికి ఈ సమావేశంలో నిర్ణయించారు.

5 నుంచి 25 మైళ్ళ వరకు మైలుకు నాలుగు రూపాయల చొప్పున రవాణా ఛార్జీ వసూలు చేస్తారు.

అదు టన్నుల లారీకి సుమారు 100 మైళ్ళ వరకు మైలుకు రెండు రూపాయలు చొప్పున, 50 నుంచి 100 మైళ్ళవరకు మైలుకు మూడు రూపాయలు చొప్పున, 25 నుంచి 50 మైళ్ళవరకు మైలుకు 3½ రూపాయల చొప్పున, అయిదు నుంచి 25 మైళ్ళ వరకు నాలుగున్నర రూపాయల చొప్పున ఛార్జీలు వసూలు చేస్తారు.

తొమ్మిదిటన్నుల లారీకి రవాణా రేటు అరు టన్నుల లారీ రేటుకంటే ఒకటిన్నర రెట్లువుంటుంది. ఈ కొత్త రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయి.

మూడేళ్ళలో విజయవాడ-గూడూరు రైలుమార్గం విద్యుదీకరణ పూర్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 28— విజయవాడ—గూడూరు సెక్షన్‌లో రైల్వేమార్గం విద్యుదీకరణ కార్యక్రమం సంతృప్తికరంగా కొనసాగుతున్నదని, ఈ ప్రాజెక్టుపై ఇప్పటికి ఎనిమిదికోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎన్. వి ఎన్. మూర్తి నేడిక్కడ చెప్పారు. ఈ సంవత్సరం మరి రెండు కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నట్లు అయన పేర్కొంటూ, 1976—77 లో ఈ ప్రాజెక్టుకు ఎనిమిది నుంచి తొమ్మిది కోట్ల రూపాయల వరకు లభించగలదన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు. 1978—79 సంవత్సరం సర్వకాలానికి విద్యుదీకరణ పూర్తికాగలదని అయన చెప్పారు.

